# సులువైన సూత్రాలతో బోధించండి



ప్రసంగిస్తున్న డా.సుష్మ, పాల్గొన్న అతిథులు

**నార్సింగి:** సులువైన సూత్రాలతో విద్యార్థులకు విషయం అర్థమయ్యేలా అధ్యాపకులు బోధించాలని జేఎన్‌టీయూహెచ్ ఈఈఈ విభాగం అధిపతి డా.ఎం. సుష్మ అన్నారు. శుక్రవారం గండిపేట ఎంజీఐటీ కళాశాల ఈఈఈ విభాగం వార్షిక సాంకేతిక ఉత్సవం పొటెన్షియా-13ను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదస్సులో పాల్గొంటున్న నిపుణులు, మేధావులతో విద్యార్థులు ఎక్కువ సమయం గడిపి వారి ఆలోచనలు, నైపుణ్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ (ఐఈ-ఏపీ సెంటర్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎస్ రావు మాట్లాడుతూ ఇంధన పొదుపునకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బీహెచ్‌ఈఎల్ ఆర్ అండ్ డీ విభాగం మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.హరిశంకర్ జైన్ మాట్లాడుతూ విద్యుత్తు ఉత్పత్తిలో నష్టాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎంజీఐటీ ప్రిన్సిపాల్ డా.జి.చంద్రమోహన్‌రెడ్డి, పొటెన్షియా-13 కన్వీనర్ బి.నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.